విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా
స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల
వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189



TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA






హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్,జగిత్యాల శుక్రవారం 21 ఫిబ్రవరి 2025 పేజీలు : 4 వెల : 2.00



# ప్రజలకు గుడ్‌న్యూస్

# సన్నబియ్యంపై అప్‌డేట్



ఎన్నికల్లో హామీ ఇచ్చారు. ఆ మాటను నిలబెట్టుకుంటామని రెండుసార్లు వాయిదాలు కూడా పెట్టారు. ముచ్చటగా మూడోసారి పక్కాగా..సన్నబియ్య పంపిణీ స్టార్ట్ చేస్తామంటున్నారు.అందుకు ఉగాది పండుగకు ముహూర్తం ఫిక్స్ చేసింది తెలంగాణ సర్కార్. గత డిసెంబర్‌లోనే సన్నబియ్యం ఇవ్వాలనుకున్నారు. కానీ కొత్త రేషన్ కార్డుల ప్రాసెస్ అప్పటికీ అయిపోలేదు.ఇప్పుడు కూడా ఇంకా కొలిక్కి రాలేదు. అందుకే ఉగాది పండగను తెరపైకి తీసుకొచ్చారు. ఉగాది నుంచి కచ్చితంగా సన్నబియ్యం ఇస్తామని చెబుతున్నారు కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలు. సన్నబియ్యం పంపిణీ రెండుసార్లు వాయిదా పడటానికి..రెండు కారణాలు ఉన్నాయట. కొత్త రేషన్ కార్డుల అంశం ఒక సవాల్ అయితే. మరొకటి బియ్యం సేకరణ. అధికారుల మధ్య సమన్వయం లేక రేషన్‌కార్డుల విషయంలో గందరగోళం నడుస్తోందట. రాష్ట్రంలో ప్రస్తుతం 89 లక్షల వైట్ రేషన్ కార్డులు ఉన్నాయి.ప్రజల నుంచి మరో 40 లక్షల వరకు కొత్త రేషన్‌కార్డుల కోసం దరఖాస్తులు వచ్చాయి. కానీ అధికారులు మాత్రం మొదట్లో 6 లక్షల 68 వేల దరఖాస్తుదారులను మాత్రమే అర్హులుగా తేల్చారు. ఎమ్మెల్యేల నుంచి విజ్ఞప్తులు రావడంతో అప్లై చేసుకున్న అందరికీ రేషన్ కార్డు ఇవ్వాలని నిర్ణయించారట. ఎమ్మెల్సీ కోడ్ అయిపోగానే రేషన్ కార్డులు ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. కొత్త రేషన్‌కార్డుల కోసం పలు డిజైన్లను కూడా పరిశీలించారు. ఒకట్రెండు రోజుల్లో డిజైన్లను ఫైనల్ చేసి..కార్డులు అందజేయాలని నిర్ణయించారు.

## భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న సినీ హీరో గోపీచంద్



వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానాన్ని గురువారం ప్రముఖ తెలుగు చిత్ర హీరో గోపీచంద్ సందర్శించారు. ఆలయానికి విచ్చేసిన గోపీచంద్ కు ఆలయ సహాయ కమిషనర్, ఈఓ శేషు భారతి స్వాగతం పలికి, ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.పూజానంతరం ప్రధానార్చకులు భద్రకాళి శేషు మహదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేష వస్త్రాలు బహూకరించి ప్రసాదాలు అందజేశారు. అనంతరం టిఎన్జిఓ భాగ్యనగర్ హౌజింగ్ సొసైటీ అధ్యక్షుడు సత్యనారాయణ గౌడ్ సొసైటీ పాలకవర్గంతో కుటుంబ సమేతంగా భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్నారు. వారితో ఈ కార్యక్రమంలో హనుమకొండ టిఎన్జిఓ అధ్యక్షులు ఆకుల రాజేందర్, సెక్రెటరీ బైరి సోమయ్య, టిఎన్జిఓ కార్యవర్గం తదితరులు పాల్గొన్నారు.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA


## నిజాయితీపరుడు సేవా తత్పరుడు ప్రసన్నా హరికృష్ణకు అండగా నిలవండి..



**-జమ్మికుంటలో విస్తృత ప్రచారం చేసిన అభిమానులు.**

**జమ్మికుంట: ఫిబ్రవరి 20( మన వార్త (ప్రతినిధి):** నిజాయితీపరుడు, సేవా తత్పరుడు ప్రసన్నా హరికృష్ణకు అండగా నిలవండని కోరుతూ జమ్మికుంటలో గౌడిశాల రమేష్ డివిజన్ ఇంచర్చ్ అధ్వర్యంలో ఎర్ర శ్రీధర్, గదేపాక కుమార్ రాజా, మిడిదొడ్డి విజయ్, అంతడుపుల శ్రీనివాస్, మిదిదొడ్డి రమేశ్, మాచర్ల శ్రీనివాస్, ప్రశాంత్, ప్రవీణ్, జమ్మికుంటలో విస్తృత ప్రచారం నిర్వహించారు. ప్రసన్న హరికృష్ణ ఎమ్మెల్సీగా గెలిస్తే ఏ ఏ అభివృద్ధి కార్యక్రమాలు చేపడతారో ముందుగానే ప్రణాళికాబద్ధంగా రూపొందించిన కరపత్రాన్ని పట్టభద్రులకు, ఉద్యోగ ఓటర్లకు పంచుతూ ప్రసన్న హరికృష్ణకు మద్దతు తెలుపాలని కోరారు. 19 ఏళ్లుగా ఉద్యోగం చేస్తూ అసిస్టెంట్ ప్రొఫెసర్ కు రాజీనామా చేసి ప్రజాసేవకు అంకితమై రూపాయికే ఆన్లైన్ కోచింగ్ ఇస్తూ ఎంతోమంది నిరుద్యోగులకు ఉద్యోగ కల్పనలో చేదోడువాదోడుగా అండగా నిలిచారన్నారు. కొందరు విద్యా వ్యాపారంగా భావించే వారికి బుద్ధి చెప్పాలంటే నీతి నిజాయితీతో ప్రజాసేవ చేసేందుకు ఎమ్మెల్సీగా ముందుకు వచ్చిన ప్రసన్న హరికృష్ణకు మద్దతు తెలిపాలని వారు కోరారు. జమ్మికుంట పట్టణంలోని వాకర్స్ మైదానం వద్ద జిమ్ ల వద్ద, వ్యాపార కూడలిల వద్ద నిరుద్యోగులను, పట్టభద్రులను కలిసి ఓటు అభ్యర్థించారు. కాగా వారి ప్రచారానికి ఉద్యోగులు, నిరుద్యోగులు, పట్టభద్రుల నుండి విశేష స్పందన లభించడం కోసమెరుపు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి గెలుపుకు కృషి చేయాలి..



**జమ్మికుంట, ఫిబ్రవరి 20( మన వార్త ప్రతినిధి):**
పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి విజయానికి కృషి చేయాలని,దానికి కో-ఆర్డినేటర్ లు సమిష్టిగా,సమన్వయంతో పని చేయాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి కోరారు.హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ ఆధ్వర్యంలో ఇళ్ళందకుంట,జమ్మికుంట మండల కో-ఆర్డినేటర్ ల సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పట్టభద్రుల హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి హాజరయ్యారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఓటరును నేరుగా ఇంటికి వెళ్లి కలవాలని,పట్టభద్రుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధి ఉందని,పట్టభద్రుల సమస్యలను శాసనమండలిలో నరేందేర్ రెడ్డి గట్టిగా కొట్లాడతారని అన్నారు.ప్రచారం చేసే సమయంలో వారి సమస్యలు తెలుసుకోవాలని,వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి..




**-పట్టణ సిఐ రవి...**

**జమ్మికుంట, ఫిబ్రవరి 20( మన వార్త ప్రతినిధి):** చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని పట్టణ సీఐ విద్యార్థులకు సూచించారు.జమ్మికుంట పట్టణంలోని స్థానిక ప్రభుత్వ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో,బాలికల మరియు కోరపల్లి ప్రభుత్వ పాఠశాల అధ్యాపకుల బృందంచే డ్రగ్స్ పై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పట్టణ సీఐ వరంగంటి రవి హాజరై విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి భావిభారత పౌరులని విద్యార్థి దశలోనే పిల్లలను మంచి మార్గంలో నడిపించాలని మన చుట్టూ జరుగుతున్నటువంటి కొన్ని అనైతిక కార్యక్రమాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.యువత డ్రగ్స్ మరియు గంజాయి లాంటి మాదకద్రవ్యాలకు అలవాటు పడకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిదీ అని, అలాంటి కార్యక్రమాలపై యువత ఎల్లప్పుడూ ముందుండి మంచి మార్గంలో నడవాలని సూచించారు. ఒకప్పుడు పట్టణాల్లో, నగరాల్లో మాదకద్రవ్యాలు డ్రగ్స్, గంజాయి లాంటి చెడు వ్యసనాలకు అలవాటయ్యే యువత నేడు చాప కింద నీరు లాగా డ్రగ్స్ గంజాయి లాంటి పదార్థాలు నేడు పల్లెల్లోకి చేరుకున్నాయని చెప్పారు.ముఖ్యంగా జమ్మికుంటలో రైల్వే స్టేషన్ ఉండడం వలన ఉత్తరాది రాష్ట్రాల నుండి జమ్మికుంటకు గంజాయి మాదకద్రవ్యాలను సులువుగా రవాణా చేసుకొని నేడు విద్యార్థులకు యువతకు చెడు వ్యసనాలకు అలవాటు చేస్తున్నారని తెలిపారు. కావున యువకులు ,విద్యార్థులు చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా ఎల్లప్పుడూ మంచి మార్గంలోనే నడచి శ్రద్ధగా చదువుకొని ఉన్నత స్థితిలో ఉండాలి విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారిని ఎం. హేమలత, బాలికల పాఠశాల హెచ్‌ఎం సుధాకర్ తో పాటు బాలుర పాఠశాల అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

## హరీష్ రావు కృష్ణా జలాల గురించి మాట్లాడడం హాస్యపదంగా...

**-భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి...**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఫిబ్రవరి / 20 / మన వార్త జిల్లా ప్రతినిధి**



కృష్ణా జలాలపై సిద్దిపేట శాసనసభ్యులు హరీష్ రావు అన్యాయం జరుగుతుందని మాట్లాడుతుంటే నాతో పాటు తెలంగాణ ప్రజలకు కూడా నవ్వొస్తుంది. మీరు తెలంగాణ ఏర్పడినాక మొట్ట మొదటిసారిగా అధికారంలోకి వచ్చినప్పుడు పాలమూరు ప్రాజెక్టుకు పునాది రాయి వేసి పది ఏళ్ల పాలనలో పట్టించుకోని మీరు సెంట్రల్ గవర్నమెంట్ ఆధీనంలో ఉన్న కృష్ణా జలాల పై ఉన్న అని ప్రాజెక్టులపై అపెక్స్ మీటింగ్ నిర్వహించి గెజిట్ రిలీజ్ చేస్తే వ్యతిరేకించనీ మీరు అసలు ఒక్కసారి కూడా ఆ మీటింగ్ కు హాజరు కాకపోగా గోదావరి జలాలను తీసుకువెళ్లి రాయల సీమను షష్యశ్యామలం చేస్తామని నీ మామ కేసీఆర్ రోజా ఇంట్లో చాపల పులుసు తిని ముచ్చట చెబుతున్నారు. 2005 ఉద్యమం సమయంలో ఒక్క చుక్క నీరును కూడా వదిలిపెట్టమని చెప్పిన మీరు అధికారంలో ఉన్నప్పుడు పోతిరెడ్డిపాడుకు ఎనిమిది టీఎంసీల నీళ్లు వెళుతుంటే నిమ్మకు నీరెత్తినట్లు చూస్తూ ఒక్కరోజు కూడా మాట్లాడని మీరు ఇవాళ అధికారం కోల్పోగానే మాట్లాడడం విడ్డూరంగా ఉంది. 2021 లో కృష్ణా జలాల మీద జరిగిన అపెక్స్ మీటింగ్లో సెంట్రల్ గవర్నమెంట్ ఆధీనంలోకి వెళ్లడానికి మీ మామగారైనటువంటి కేసీఆర్ ఒప్పుకున్నారు. ఆనాడు మీరు ఇలాంటి మాటలు మాట్లాడలేదు 299 టీఎంసీలు కృష్ణా జలాలకు 500 చిల్లర టీఎంసీలు ఆంధ్రకు ఇచ్చినప్పుడు మీరు ఎందుకు మాట్లాడలేదు ఆ రోజు నిలదీయాల్సిన మీరు ఎందుకు నిలదీయలేదు...తప్ప మీరు ఒక ఇరిగేషన్ మినిస్టర్ గా ఉండి మీ బాధ్యతలు మీరు సక్రమంగా నిర్వర్తించకుండా కాలేశ్వరం కట్టి లక్ష కోట్లు పెడితే ఒక్క ఆయకట్టు కూడా దానికింద నీళ్లు ప్రవహించే పరిస్థితి లేదు..దీన్నిబట్టి అర్థ మవుతుంది. మీరు చేసిన దౌర్భాగ్యమైన పాలన గురించి ఇలా మీరు పూట పూటకు బుర్రకథలు , హరికథలు చెప్తే తెలంగాణ ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరు.గుర్తుపెట్టుకో హరీష్ రావు అని భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు.

## మోడల్ స్కూల్ టీచర్స్ కి 010 నోషనల్ సర్వీస్ సాధించి పెడతా



**-పూల రవీందర్ ...**

**వరంగల్ జిల్లా ఫిబ్రవరి20(మనవార్త ప్రతినిధి):** ఉమ్మడి వరంగల్, ఖమ్మం,నల్గొండ జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అధ్యాపక, ఉపాధ్యాయ, సంఘాలు బలపరిచిన అభ్యర్థి మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్ గెలుపే లక్ష్యంగా ముందుకు కొనసాగుతున్నారు. తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ప్రభుత్వ స్కూల్స్, తెలంగాణ మోడల్ స్కూల్స్, స్థితిగతులపై మోడల్ స్కూల్ సమస్యలను పరిష్కరిస్తా ముఖ్యంగా 010 నేషనల్ సర్వీస్, కారుణ్య నియామాకాలు, హెల్త్ కార్డ్స్, మెడికల్ రియంబర్మెంట్స్, సిపిఎస్, మ్యాచింగ్ గ్రాంట్, టీజీటీ హిందీ పోస్టు అప్ గ్రేడేషన్,జేఎల్ అప్ గ్రేడేషన్,సాధించి.పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.విద్య వ్యవస్థ పైన, స్కూల్స్, కాలేజీల పైన మంచి పట్టున్నా వ్యక్తి గా పూల రవీందర్ ఘనత సాదించారు. సామజిక సేవా, మధ్యతరగతి ఉద్యోగస్తుల మంచి చేడులు చూసుకునే వ్యక్తి గా సమాజం లో గుర్తింపు పొందారు. ఉపాధ్యాయ సంక్షేమనికి నిరంతరం ఆరాటపడే మనసు కలిగినవాడిగా అందరి మన్ననలు పొందాడు. ఇలాంటి మంచిచేసే మనవాతవాదిని చట్ట సభలకు పంపివ్వడానికి ఉద్యోగస్తులు సిద్దంగా వున్నారు.

## ఎమ్మెల్సీ యాదవరెడ్డి కి ఆహ్వాన పత్రిక అందజేత



**గజ్వేల్ ఫిబ్రవరి 20(మన వార్త ప్రతినిధి జీ మురళి)** సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో గురువారం ఎమ్మెల్సీ యాదవరెడ్డి కి యాదాద్రి భువనగిరి జిల్లా కాచారం రేణుక ఎల్లమ్మ దేవాలయం వ్యవస్థాపక అధ్యక్షుడు వంగపల్లి అంజయ్య స్వామి ఆహ్వాన పత్రిక అందజేశారు ఈ సందర్భంగా అంజయ్యస్వామి మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లా కాచారంలో శ్రీ రేణుకా ఎల్లమ్మ దేవాలయం వార్షికోత్సవ వేడుకలు ఆదివారం అనగా 23 - 02 - 2025 రోజున నిర్వహించే వార్షికోత్సవ వేడుకలకు రావాల్సిందిగా ఎమ్మెల్సీ యాదవరెడ్డికి ఆహ్వాన పత్రిక అందజేయడం జరిగింది అని అన్నారు అనంతరం ఎమ్మెల్సీ యాదవరెడ్డి మాట్లాడుతూ వంగపల్లి అంజయ్య స్వామి సేవలు అభినందనీయం అని, ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ, ప్రతి మంగళవారం రేణుకా ఎల్లమ్మ దేవాలయంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం అభిందనీయం అని, అన్నారు

## రిపోర్టర్ రేవెల్ల రామచందర్ ప్రధమ వర్ధంతిలో పాల్గొన్న రవియాదవ్



**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 20 (మనవార్త ప్రతినిధి)** శేరిలింగంపల్లి పాపిరెడ్డి కాలనీలో ఉండే చార్మినార్ ఎక్స్ ప్రెస్ %�льг +ూ%6న్యూస్ రిపోర్టర్ రేవెల్ల రాంచందర్ ప్రథమ వర్ధంతి సందర్భంగా రామచందర్ చిత్రపటానికి మారబోయిన రవి యాదవ్ పూలమాల వేసి నివాళులు అర్పించారు .రవి యాదవ్ మాట్లాడుతూ రాంచందర్ ఎంతో ఆప్యాయంగా పలకరించేవాడు అందరిలో కలిసిమెలిసి ఉండేవాడు అని ఈసందర్భంగా గుర్తు చేసుకున్నారు రామచందర్ కుటుంబానికి ఎటువంటి సహాయం కావాలన్నా నేను అండగా ఉంటానని ఆ కుటుంబానికి ధైర్యం చెప్పారు,ఈ కార్యక్రమంలో పాల్గొన్న రామచందర్ తమ్ముడు రేవల్లే కుమార్, రేవల్లే జమ్మయ్య, మల్లేష్, సాయి నందన్ ముదిరాజ్, రిపోర్టర్స్ షకీల్, కర్ర బాబు, అశోక్, మురళి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లి ముఖ్యమంత్రి రేఖా గుప్తకు అభినందనలు తెలిపిన నరేష్ గుప్త




**గజ్వేల్ ఫిబ్రవరి 20(మన వార్త ప్రతినిధి జీ మురళి)** ఢిల్లీ ముఖ్యమంత్రిగా ఆర్యవైశ్య మహిళ రేఖా గుప్తా బాధ్యతలు చేపట్టడం అభినందనీయమని గజ్వేల్ పట్టణ బిజెపి పార్టీ ఉపాధ్యక్షుడు నరేష్ గుప్తా అన్నారు గురువారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో ఆర్యవైశ్య నాయకుడు బిజెపి పట్టణ ఉపాధ్యక్షుడు నరేష్ గుప్తా మాట్లాడుతూ బిజెపి పార్టీలోనే అందరికి న్యాయం జరుగుతుందని, భారత ప్రధాని మోడీ నాయకత్వంలో భారతదేశం శరవేగంగా అభివృద్ధి చెందుతుందని, ఆర్యవైశ్యులకు బిజెపిలో మంచి గుర్తింపు ఉంటుందని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి పార్టీ జయకేతనం ఎగురవేస్తుందని ప్రజలు బిజెపి వైపు ఉన్నారని అన్నారు

## దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ కు మహాశివరాత్రి ఆహ్వాన పత్రిక అందజేత



**-ఆలయ ఈఓ కె. వినోద్ రెడ్డి...**

**-దేవాదాయ శాఖమంత్రికి రాజన్న ప్రసాదం,ఆశీర్వచనం అందజేసిన అర్చకులు....**

**వేములవాడ ఫిబ్రవరి 20 (మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**
తెలంగాణ రాష్ట్రంలోనే అతిపెద్ద ప్రసిద్ధ పుణ్యక్షేత్రం అయిన వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి వారి దేవస్థానంలో ఈ నెల 25 నుంచి 27 వరకు ఎంతో వైభవంగా నిర్వహించే మహా శివరాత్రి జాతర వేడుకలకు రావాల్సిందిగా కోరుతూ దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ కు , రెవిన్యూ ఇండోమెంట్స్ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్ ఐఏఎస్, దేవాదాయ శాఖ కమిషనర్ శ్రీధర్ ఐఏ ఎస్,మరియు సిఎం సలహాదారు శ్రీనివాస రాజు రిటైర్డ్ ఐ ఏ ఎస్ ,లా సెక్రెటరీ తిరుపతి రెడ్డి ,ఆలయ ఈఓ కె.వినోద్ ,ఆలయ అర్చకులు, మహాశివరాత్రి ఆహ్వాన పత్రికను బుధవారం అందజేశారు.

## పిడిచేడ్ లో ఘనంగా చత్రపతి శివాజీ విగ్రహం ఆవిష్కరణ



**గజ్వేల్ ఫిబ్రవరి 20(మన వార్త ప్రతినిధి జీ మురళి)**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం పిడిచెడ్ గ్రామంలో నూతనగా ఏర్పాటు చేసిన శివాజీ విగ్రహాన్ని శివాజీ జయంతి సందర్భంగా శివాజీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ విగ్రహం ఘనంగా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న గజ్వేల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, మాజీ జడ్పీటీసీ పంగ మల్లేశం,గ్రామ మాజీ సర్పంచ్ నాగిరెడ్డి, మాట్లాడుతూ పిడిచెడ్ లో శివాజీ విగ్రహం ఏర్పాటు చేయడం అభినందనీయం అని యువతకు స్ఫూర్తి శివాజీ మహారాజ్ అని అన్నారు,అనంతరం విగ్రహ ఏర్పాటుకు సహకరించిన వారికి యూత్ సభ్యుల ఆధ్వర్యంలో చిరు సన్మానం చేశారు, ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ శిల్ప అశోక్, పిట్ల రాములు, అనంతరావుపల్లి మాజీ సర్పంచ్ కొమురయ్య, రాగట్లపల్లె పాండు, హనుమంత్ రెడ్డి , అంజయ్య శర్మ పంతులు, హైందవ సోదరులు, భజరంగ్ దళ్ సభ్యులు, విశ్వ హిందు పరిషత్ సభ్యులు,అన్ని పార్టీల నాయకులు కార్యకర్తలు,శివాజీ అభిమానులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు



## కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని గెలిపించాలి..



**ఇల్లంతకుంట ఫిబ్రవరి 20 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు):** ఇల్లంతకుంట మండల కేంద్రంలో గురువారం రోజున దళిత సంఘాల ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కాలేజ్ మరియు మోడల్ స్కూల్ తో పాటు ప్రభుత్వ ప్రైవేట్ విద్యా సంస్థల్లో తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి వారికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించవలసిందిగా అభ్యర్థించడం జరిగింది.వీటితో పాటు మండలంలోని పట్టబద్రులను ప్రత్యక్షంగా కలుసుకుని నరేందర్ రెడ్డి వారిని గెలిపించుటకు అభ్యర్థించడం జరిగింది.ఈ సందర్భంగా దళిత సంఘాల నాయకులు మాట్లాడుతూ పట్టభద్రుల నుండి సానుకూల స్పందన లభించినట్టుగా తెలిపారు.అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి వారు సమాజాభివృద్ధికి బాసటగా నిలబడటం కోసం నిరుద్యోగులకు ఉద్యోగ భరోసా కల్పించడానికి అన్ని వర్గాల నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి కల్పించడమే ప్రధాన ఎజెండగా రాజకీయాలకు రావడం జరిగింది అన్నారు.నిస్వార్ధంగా నిబద్ధతతో ఒక పటిష్టమైన ప్రణాళికతో ఉన్నతమైన నాణ్యమైన విద్య అందిస్తూ ఎంతో మందిని తన విద్యా సంస్థల్లో నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించడం జరిగిందన్నారు.రాజకీయాల్లో నూతన ఉరవడి సృష్టించడానికి అన్ని వర్గాల అభివృద్ధి ధ్యేయంగా ఉద్యోగ అవకాశాల కేంద్రంగా తీర్చిదిద్దడం కోసం నడుం బిగించారు.ప్రతి సంవత్సరము జాబు క్యాలెండర్ అమలు చేయుటకు కృషి చేస్తా అని చెప్పడం జరిగింది గ్రంథాలయాల పునరుద్ధరణ కోసం అలాగే విశ్వ విద్యాలయాలను అభివృద్ధి చేయడము కోసం ముందుకు రావడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు దండి రవీందర్,బోలుమల్ల సదానందం,దామర సత్యం,పులి సుధీర్ తో పాటు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బి.రాఘవరెడ్డి,దళిత నాయకుడు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మామిడి సంజీవ్,మరియు ఆయా విద్య సంస్థలోని అధ్యాపకులు,ఉపాధ్యాయులు పట్టభద్రులు పాల్గొన్నారు.

## నిరుద్యోగుల ఆకాంక్షలు నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం



**-నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు...**

**-వేములవాడ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్...**

**వేములవాడ ఫిబ్రవరి 20 (మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**
రాష్ట్రంలో నిరుద్యోగుల ఆకాంక్షలు నెరవేర్చడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతున్నదని వేములవాడ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్ అన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. నిరుద్యోగులకు, గ్రాడ్యుయేట్లకు అపన్న హస్తమందిస్తున్న కాంగ్రెస్ పార్టీని ఎమ్మెల్సీ ఎన్నికల్లో దీవించాలని కోరారు. ఈరోజు గురువారం వేములవాడ పట్టణం 26 27 వార్డులలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీను నిలబెట్టుకునేందుకు రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరంతరం పాటుపడుతున్నారని పేర్కొన్నారు. ఇందుకు అనుగుణంగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో జాబ్ క్యాలెండర్ రూపొందించి అమలు చేస్తున్నారని చెప్పారు. నిరుద్యోగులకు ఎప్పటికప్పుడు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకే ఒక రోడ్డు మ్యాప్ ఉండేలా జాబ్ క్యాలెండర్ ను ప్రవేశపెట్టారని పేర్కొన్నారు. గత బీఆర్ఎస్ పాలకులు నిరుద్యోగులను నిలువున ముంచారని, వారిని రోడ్డున పడేశారని మండిపడ్డారు. ఉద్యమ సమయంలో వాడుకొని అధికారంలోకి రాగానే నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించకుండా కేసీఆర్ ఇంట్లో మాత్రం కుటుంబ సభ్యులందరికీ ఉద్యోగాలు కల్పించారని ఆరోపించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపితో పాటు ఇతర పార్టీల అభ్యర్థులు చెబుతున్న మాయమాటలను గ్రాడ్యుయేట్లు, నిరుద్యోగులు నమ్మవద్దని సూచించారు. నిరుద్యోగులకు నిరంతరం నీడలా తోడుగా ఉండేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని పేర్కొన్నారు. త్వరలో జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గ్రాడ్యుయేట్లు గెలిపించాలని కోరారు. త్వరలో రాష్ట్రంలో పెద్ద ఎత్తున ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి ప్రభుత్వం సన్నాహాలు చేస్తున్నదని, ఈ విషయాన్ని గ్రాడ్యుయేట్లు, నిరుద్యోగులు గమనించాలని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీని ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆశీర్వదించాలన కోరారు. ఈ కార్యక్రమంలో బిసి సెల్ పట్టణ అధ్యక్షులు నాగుల రాము గౌడ్, ఉపాధ్యక్షులు నేరెళ్ల శ్రీధర్ గౌడ్, జిల్లా నాయకులు ముప్పిడి శ్రీధర్, అంబాటి చంద్రశేఖర్ యాదవ్, తదితరులు ఉన్నారు.

## శ్రీ లక్ష్మి నరసింహ స్వామిని దర్శించుకున్న నూతన మధువరులు



**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 20 (మనవార్త ప్రతినిధి)** శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ప్రధమ కుమారుడు రాగం అనిరుధ్ యాదవ్, పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ కుమార్తె జాగృతి సాయి వివాహము ఇటీవల జరిగిన సందర్భంగా ఇరు కుటుంబాల సభ్యులు తెలంగాణ ప్రముఖ పుణ్యక్షేత్రమైన యాదాద్రి (యాదగిరిగుట్ట) శ్రీ లక్ష్మి నరసింహ స్వామిని దర్శించుకుని నూతన వధూవరులతో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. అనంతరం సత్యనారాయణ స్వామి వ్రతం నిర్వహించారు. అనంతరం కొమురవెల్లిలోని మల్లన్న స్వామి వారి ఆలయంలో స్వామి వారిని దర్శించుకుని నూతన వధూవరులకు స్వామి వారి ఆశీస్సులు ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## సరైన అనుమతులు లేకపోవడంతో కరీంనగర్ డెయిరీ ప్లాంట్ మూసివేత




**-పాడి రైతులకు ఇబ్బందులు కలగకుండా ప్రత్యామ్నాయ చర్యలు...**

**-కలెక్టర్ సందీప్ కుమార్ ఝా....**

**రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి -20 (మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**
వేములవాడ మండలం అగ్రహారంలోని కరీంనగర్ మిల్క్ ప్రొడ్యూసర్ డెయిరీ ప్లాంట్ కు సరైన అనుమతులు లేకపోవడంతో, ప్రమాద నివారణ చర్యల్లో భాగంగా తాత్కాలికంగా మూసివేసినట్లు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఒక ప్రకటనలో తెలిపారు.పరిశ్రమల శాఖ నుండి ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ వారి అనుమతులు, రెవెన్యూ శాఖ నుండి ల్యాండ్ కన్వర్జేషన్ అనుమతులు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ వారి అనుమతులు, మున్సిపల్ శాఖ అనుమతులు మొదలగు లేనందున తాత్కాలికంగా కరీంనగర్ డెయిరీని తాత్కాలికంగా మూసి వేయడం జరిగిందని తెలిపారు. వేములవాడ టౌన్ ప్లానింగ్ అధికారులు ముందస్తుగా నోటీసులు జారీ చేయగా, వాటిని తీసుకోవడానికి నిరాకరించడం జరిగిందని కలెక్టర్ గుర్తు చేశారు. జిల్లా లోని పాడి రైతులకు ఇబ్బంది కలగకుండా ప్రత్యామ్నాయంగా విజయ డెయిరీ ఆధ్వర్యంలో అధిక ధరకు పాలను సేకరించడం జరుగుతుందని వివరించారు. పాల సేకరణలో ఏమైనా ఇబ్బందులు ఎదురైతే 8341031867, 9121160538, 9398684240 సెల్ నెంబర్ లలో సంప్రదించాలని సూచించారు.

## కేంద్ర రాష్ట్ర పథకాల రుణాలపై మహిళలు దృష్టి పెట్టాలి...




**-కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బ్యాంకు లింకేజ్ రుణాలు పెండింగ్ పెట్టకుండా మంజూరు చేయాలి...**

**-యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఫిబ్రవరి / 20 / మన వార్త జిల్లా ప్రతినిధి**
మహిళలు రైతు రుణాలు మరియు రాష్ట్ర కేంద్ర పథకాల రుణాల మంజూరుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు.గురువారం రోజు మినీ మీటింగ్ హాల్ లో బ్యాంకర్ల తో 2024-25 డిసెంబర్ త్రైమాసిక డిస్ట్రిక్ట్ కన్సల్టేటివ్ కమిటీ జిల్లా స్థాయి సమీక్ష సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరైనారు.యువత మరియు స్త్రీలకు ఉన్న ఉపాధి అవకాశాల పై వారికి అవగాహన కల్పించి అట్టి రంగాలలో వారి అభివృద్ధికి ఆర్థిక సహాయాన్ని అందించడం ద్వారా ప్రభుత్వ లక్ష్యాలను నెరవేర్చాలని జిల్లా కలెక్టర్ హనుమంత్ రావు బ్యాంక్ ప్రతినిధులకు సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాల రుణాలను శీఘ్రంగా అందించాలని తెలిపారు బ్యాంకులకు నిర్దేశించిన వార్షిక లక్ష్యాలను అధిగమించాలని సంబంధిత బ్యాంకు అధికారులను ఆదేశించారు. మరియు మెప్మా ఆధ్వర్యంలో 88 .14 కోట్ల రుణాలను మహిళకు అందచేయడం జరిగింది. కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన పథకాల ద్వారా సామాజిక ప్రయోజనాలను సాధించడానికి బ్యాంకుల సహకారం కీలకమని కలెక్టర్ స్పష్టంచేశారు. ఈ కార్యక్రంమంలో జిల్లా కలెక్టర్ ఎన్ఏబిఏఆర్డి పొటెన్షియల్ లింక్డ్ ప్లాన్ (పిఎల్పి) 2025-26 పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సమావేశంలో గ్రామీణభివృద్ధి అధికారి నాగిరెడ్డి , జిల్లా పరిషత్ ముఖ్య నిర్వహణధికారి శోభా రాణి , లీడ్ బ్యాంకు మేనేజర్ శివరామకృష్ణ , ఆర్బీఐ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ లక్ష్మి శ్రావ్య , నాబార్డ్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ వినయ్ కుమార్ , ఈ డి ఎస్సీ కార్పొరేషన్ శ్యామ్ సుందర్ , జిల్లా పరిశ్రమల అధికారి రవీందర్ , బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.

## ప్రెస్ క్లబ్ జిల్లా అధ్యక్షుడు లాయక్ పాష ని సన్మానించిన

# స్టార్ త్రినేత్రం స్టాఫ్ రిపోర్టర్ చేకూర్తి నవీన్



**వేములవాడ ఫిబ్రవరి 20 (మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )** వేములవాడ టీ యుడబ్ల్యూజే హెచ్ 143 రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు లాయక్ పాషా ని స్టార్ త్రినేత్రం తెలుగు దినపత్రిక జిల్లా స్టాఫ్ రిపోర్టర్ చేకుర్తి నవీన్ శాలువా కప్పి, పూలమాలవేసి ఘనంగా సన్మానించారు చేకూర్తి నవీన్ మాట్లాడుతూ జర్నలిస్టుల పక్షపాతి జిల్లా ప్రెస్ క్లబ్అధ్యక్షుడు అయిన లాయక్ పాషా మరిన్ని ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు వారు జిల్లా అధ్యక్షునిగా ఎన్నికైనందుకు వారికి శుభాకాంక్షలుతెలియజేశారు.

## క్రీడల్లో రాణించి రాష్ట స్థాయిలో పేరు ప్రతిష్టలు తీసుకురావాలి



**-క్రీడాకారులకు అండగా ఉంటామాధారం మాజీ సర్పంచ్ ద్యాప నిఖిల్ రెడ్డి...**

**ఫిబ్రవరి20 మన వార్త ప్రతినిధి**

ఊర్కొండ మండలం లో క్రీడలను ప్రోత్సహించడమే లక్ష్యంగా ముందుకు వెళ్దామని మాధారం మాజీ సర్పంచ్ ధ్యాప నిఖిల్ రెడ్డి అన్నారు. జిల్లా స్థాయికి ఎంపికైనా కబడ్డీ క్రీడాకారులను గురువారం మండల కేంద్రంలో క్రీడా దుస్తులను ఆయన సొంత నిధులతో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు చదువులో బాగా రాణించాలని ఈ ప్రాంతానికి మన జిల్లాకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకువచ్చి తమ భవిష్యత్తును బంగారమయం చేసుకోవాలని క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడారు. అదేవిధంగా నేడు క్రీడలకు ఉన్న ప్రాధాన్యత మరి దేనికి లేదని, అందుకు నేటి యువతీ యువకులు,చిన్నారులు క్రీడల్లో బాగా రాణించి తమ తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకువచ్చి తమ జీవితాలను ఉన్న స్థాయికి చేరుకునే విధంగా లక్ష్యం నేర్పరచుకొని ముందుకు వెళ్లాలని కోరారు.వారి వెంట మాజీ సర్పంచ్,కబడ్డీ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు మ్యాకల శ్రీనివాసులు,ప్రధానోపాధ్యాయులు వెంకట్ రమణ, కబడ్డీ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి యాదయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ నాయక్, నాయకులు వహీద్, రవి వాల్మీకి, కంఠం రాములు, భాస్కర్, దార రాజు, దయాకర్, శ్రీశైలం వ్యాయమ ఉపాద్యాయులు. ఉన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన విద్య,భోజనం అందించాలి



**ములుగు పిబ్రవరి 20 మనవార్త**

విద్యార్థులకు నాణ్యమైన, విద్య భోజనం అందించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆదేశించారు. వెంకటపూర్ మండలం రామంజాపూర్ లోని ప్రభుత్వ ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలను గురువారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ముచ్చటిస్తూ మెనూ ప్రకారంగా భోజనం నాణ్యతంగా,రుచికరంగా అందిస్తునారా,విద్య బోదిస్తున్న తీరును కలెక్టర్ వారిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డైనింగ్ హాల్, పడక గదులు,పరిసరాలు, స్టోర్స్, వంట గదులను కలెక్టర్ స్వయంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పిల్లలకు స్వచ్ఛమైన, రుచికరమైన ఆహారం అందించాలని ఆహారం వండే సిబ్బంది పరిశుభ్రంగా చేతులు కడుక్కొని ఆహార పదార్థాలను సిద్ధం చేయాలని కలెక్టర్ అన్నారు. స్వచ్ఛమైన త్రాగు నీరు అందించాలని, నిరంతరం విద్యుత్ అంతరాయం లేకుండా చూసుకోవాలని, ప్రతి విద్యార్థినీ, విద్యార్థుల వ్యక్తిగత, పరిశుభ్రత, మానసిక వికాసం కోసం ప్రత్యేక తరగతులు నిర్వహించి వారిని గమనిస్తూ అవగాహన కల్పించాలన్నారు. షెడ్యూల్ ప్రకారం వారికి వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు. ప్రతి సబ్జెక్టు పై ఎలాంటి సందేహాలు ఉన్న సమాధానాలు చెబుతూ విద్య బోధనలు అందించాలని

## దగాపడ్డ ఆటో కార్మికులకు బిఆర్ఎస్ పార్టీ అండ



**హనుమకొండ జిల్లా ఫిబ్రవరి20(మనవార్త ప్రతినిధి):** హనుమకొండ వడ్డేపల్లి 60వ డివిజన్ లో శ్రీ చైతన్య పొదుపు మరపు పర్మతి పరస్పర సహాయక సహకార సంఘం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ముఖ్యఅతిథిగా మాజీ చీఫ్ విప్ హన్మకొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ పాల్గొని మాట్లాడుతూ అమలు కానీ హామీలు మోసపూరిత మాటలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఆటో కార్మికులను దగా చేసింది దగా పడ్డ ఆటో కార్మికులకు బిఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది గత 30 సంవత్సరాలుగా ఆటో కార్మికుల పక్షాన ఆటో డ్రైవర్ సోదరుల సమస్యలపై వారికి అండగా ఉంటున్నాం.త్రి చక్ర పొదుపు మరియు పరపతి సహాయ సహకార సంఘం ఏర్పాటుతో ప్రైవేటు ఫైనాన్స్ కంపెనీల నుండి ఆటో డ్రైవర్ సోదరులకు విముక్తి లభించింది శ్రీ చైతన్య పొదుపు మరియు వరుపతి పరస్పర సహాయక సహకార సంఘం ఏర్పాటు సంతోషకరం.ఒకరి కోసం అందరం అందరికోసం ఒక్కరు అనే స్ఫూర్తితో ఐకమత్యంగా ఉండాలని సూచించారు.ఆటో డ్రైవర్ల ఐక్యమత్యమే సంఘం అభివృద్ధి కి తొలి అడుగు.అసంఘటిత రంగంలో ఉన్న ఆటో కార్మికుల సంఘటిత శక్తిగా ఎదుగుతున్నారు.సంఘాలు సంఘటితంగా ఉంటేనే సమస్యలు ఎదుర్కొగలం.ఈ కార్యక్రమంలో ద్విచక్ర పొదుపు సంఘం నిర్వాహకులు రవీందర్ రెడ్డి,శ్రీ చైతన్య పొదుపు సంఘం అధ్యక్షుడు ఉప్పుల రాజేందర్, ఉపాధ్యక్షులు బల్నూరి రవి, ప్రధాన కార్యదర్శి రామచందర్,కోశాధికారి సురేష్, బచ్చు రవీందర్, గన్నబోయిన గణేష్,సూర రవి,సుదర్శన్,రోకుల రవి, బచ్చు అనిల్, సంతోష్ ,శరత్, నాగరాజు మరియు తదితరులు పాల్గొన్నారు.

## నలుగురికి ఆదర్శంగా నిలుస్తున్నరాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ అధినేత దశరథ్ నాయక్





**ఫిబ్రవరి 20 మన వార్తా ప్రతినిధి**

పేదింటి వివాహాలకు రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ 42000 ఆర్థిక సాయం .కడ్తాల్ మండలంలోని పేదింటి వివాహాలకు జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ 42000 వేల రూపాయల ఆర్థిక సాయంతో పాటు మేనమామ కట్నంకిందపట్టుచీరఅందించడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలకు పథకాల పేరుతో దొంగ మాటలు చెబుతుంటే అట్టివారికి బుద్ధి చెప్పడానికి కంకణం కట్టుకున్న కర్తాల్ మాజీ జడ్పిటిసి దశరథ్ నాయక్ కడ్తాల్ మండల కేంద్రానికి చెందిన కానుగుల అలివేలు-నాగయ్య దంపతుల కూతురు విజయలక్ష్మి వివాహానికి రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 21000 రూపాయల ఆర్థిక సాయంతో పాటు మేనమామ కట్నం కింద పట్టుచీరను ట్రస్ట్ చైర్మన్ లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు,మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ నాయక్ అందించారు.గానుగమర్ల గ్రామపంచాయతీ పరిధిలోని కాను గుబాయి తండాకు చెందిన నేనావత రాజు అనిత కుమార్తె ఝాన్సీ వివాహానికి 210000 వేల రూపాయల ఆర్థిక సాయంతో పాటు మేనమామ కట్న కింద పట్టుచీరను అందించారు. అలాగే ఝాన్సీ వివాహానికి స్థానిక నాయకులు డైరెక్టర్ సేవ్యా నాయక్. 25000 మాజీ ఉప సర్పంచ్ నేనావత్ శారద పాండు 50000వేల రూపాయల ఆర్థిక సాయం అందించగా,మాజీ వార్డు సభ్యులు నెనావత్ లక్ష్మణ్ 75000 వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు.వారికి తోడుగాబీఆర్ఎస్ నాయకులు నిరుపేదలకు మా వంతు సహాయం కూడా మేము చేస్తామంటూ శ్రీను 10000, వార్డు మెంబర్ భీమన్ 4000, శంకర్ నాయక్ 5000 రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ గ్రామ కమిటీ అధ్యక్షుడు రామకృష్ణ నాయకులు లాయక్ అలీ మహేష్ హెచ్ ఆర్ దాసు కిషన్ శ్రీకాంత్ వెంకటేష్ శ్రీశైలం కృష్ణ రతన్ సక్రు వినోద్ రవి నరేష్ నాగేష్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అంగడి స్థలాన్ని కాపాడండి :కబ్జాదారులకు వత్తాసు పలుకుతున్న తహసీల్దార్



**-50ఏళ్ల క్రితం స్థలం దానం చేసిన దాది రామస్వామి ...**

**హసన్ పర్తి ఫిబ్రవరి20(మనవార్త ప్రతినిధి):** హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలం 65 వ డివిజన్ ఎల్లాపూర్ గ్రామంలో కబ్జాకు గురౌతున్న అంగడి స్థలాన్ని కాపాడాలని గ్రామ ప్రజలు గురువారం ఆందోళన చేపట్టారు. ఎల్లాపూర్ గ్రామంలోని సర్వే నెంబర్ 316లో సుమారు 4.15 గుంటల భూమి ఉంది.అట్టి భూమిని 1981లో అప్పటి గ్రామ సర్పంచ్ పాడి చంద్రారెడ్డి గ్రామ పంచాయితీ అవసరాల నిమిత్తం కొనుగోలు చేసినారు.అట్టి భూమిలో అప్పుడు ప్రజల అవసరాల కోసం అంగడి సంత ఏర్పాటు చేయడం జరిగింది. కాలక్రమేణా సంత ఆగిపోయింది. 1988 సంవత్సరంలో అప్పటి సర్పంచ్ గోలి రామకృష్ణ రెడ్డి అప్పటి మినిష్టర్ రంగారావు సహకారంతో ఎల్లాపూర్ గ్రామానికి పశువుల దవాఖాన కోసం అంగడి భూమిలో నుండి కొంత భూమిని అప్పటి పాలక వర్గం తీర్మానం చేసి కొంత స్థలాన్ని దవాఖాన కోసం కేటాయించడం జరిగింది.అందులో ప్రజల త్రాగు నీటి అవసరాల కోసం మంచినీటి భావిని కూడా తవ్వించడం జరిగింది. తదుపరి రంగారావు సహకారంతో గ్రామ విద్యార్థులు ఉన్నత చదువుల కోసం హసన్ పర్తి గ్రామానికి వెళ్లి చదువుకుంటున్నారని గ్రహించి,ఎల్లాపూర్ కు ఉన్నత పాఠశాలను మంజూరు చేయించారు.అందుకు గానూ అట స్థలం కోసం ఇందులో నుండి కొంత భూమి కేటాయించడం జరిగింది.రెవెన్యూ రికార్డులలో కూడా అంగడి భూమి స్థలం గ్రామ పంచాయతీ అని నమోదు అయినది. గ్రామ ప్రజల పాలిట శాపంగా మారిన ధరణి వ్యవస్థ కాలక్రమేణా ధరణి గ్రామ ప్రజల పాలిట శాపంగా మారింది. రెవిన్యూ రికార్డుకు సంబంధించి ధరణిలో పాతవారు పట్టా కాలంలోని రావడంతో కబ్జాదారుల పాలిట వరంగా మారింది. ఇందుకుగాను అధికారులు లంచాలకు కక్కుర్తిపడి వారికి కొత్త పాసు బుక్కులు జారీ చేయడం జరిగింది.ఇట్టి విషయమై పలు మార్లు జిల్లా ఉన్నత అధికారులకు, హసన్ పర్తి తహసీల్దార్ కు,కలెక్టర్ కు కూడా వినతిపత్రాలు ఇవ్వడం జరిగింది.ఇది ఇలాఉండగా ప్రభుత్వ భూములు కాపాడవలసిన తహసీల్దార్ ఇట్టి భూమిని నాలా కాన్వార్షన్ చేయడం ఎంత వరకు సబబు అని గ్రామ ప్రజలు ప్రశ్నిస్తున్నారు.ఇలా అక్రమ సంపాదన కోసం ఎంతటి పని చేయడానికి ఐనా వెనుకాడని అధికారిపై తక్షణమే చట్టరీత్య చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.జిల్లా కలెక్టర్ స్పందించి చర్యలు తీసుకోవాలి.జిల్లా కలెక్టర్ స్పందించి విచారణ చేసి అక్రమంగా జారీ చేసిన పాస్ బుక్కులు రద్దు చేసి అంగడి భూమిని ప్రజలకు అప్పగించాలని గ్రామ ప్రజలు కోరారు.రెండు మూడు రోజుల్లో జిల్లా కలెక్టర్ స్పందించకుంటే తహసీల్దార్ ఆఫీస్,ఆర్డిఓ ఆఫీస్ ముట్టడి చేస్తామని గ్రామ ప్రజలు హెచ్చరించారు.

## ఉపాధి హామీ పథకంలో నిర్దేశిత లక్ష్యాన్ని పూర్తి చేయాలి



**-హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య...**

**హనుమకొండ జిల్లా ఫిబ్రవరి20(మనవార్త ప్రతినిధి):** జిల్లాలో ఉపాధి హామీ పథకానికి సంబంధించి నిర్దేశించిన వివిధ పనులను గడువులోగా త్వరితగతిన పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య అన్నారు.గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులపై ఎంపీడీవోలు, పంచాయతీరాజ్ ఈఈ, డీఈ, ఏఈలతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లాలో ఉపాధి హామీ పథకానికి సంబంధించి ఇప్పటివరకు చేపట్టిన పనులు, వాటి పురోగతి, రానున్న మార్చినాటికి సంబంధించి ఉపాధి పనుల గురించిన వివరాలను అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ ప్రణాళిక ప్రకారం నిర్దేశిత పనులను పూర్తిచేయాలన్నారు. అవెన్యూ ప్లాంటేషన్ కోసం అనువైన స్థలాలను గుర్తించాలన్నారు.మొక్కలు పెంపకానికి సంబంధించి అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. ఉపాధి హామీలో వ్యవసాయ అనుబంధ పనులకు సంబంధించినవి పూర్తి చేయాలన్నారు. ఉపాధి హామీ పనులు, ఉపాధి కూలీలకు పని దినాల సంఖ్యను పూర్తిస్థాయిలో కల్పించడం, నిర్దేశిత లక్ష్యాన్ని మార్చి నాటికి పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన పనులను పూర్తి చేసే విధంగా చూడాలన్నారు.పురోగతిలో ఉన్న పనులను త్వరగా పూర్తయ్యేటట్టు చూసుకోవాలన్నారు. వ్యవసాయ అనుబంధ పనులు పూర్తి చేయడంపై దృష్టి సారించాలన్నారు.డీఆర్డీవో మేన శ్రీను మాట్లాడుతూ జిల్లాలో ఉపాధి హామీ పని దినాల సంఖ్య నవంబర్ నుండి ఫిబ్రవరి వరకు రెండు లక్షల యాభైనాలుగు వేలుగా నిర్దేశిత లక్ష్యంగా ఉందని, మిగతా నిర్దేశిత లక్ష్యాన్ని మార్చినాటికి నిర్దేశిత లక్ష్యాన్ని పూర్తిచేయాలని ఎంపీడీవోలు, పంచాయతీరాజ్ అధికారులకు తెలియజేశారు. ప్రత్యేక ప్రణాళికతో వంద శాతం పనులను పూర్తి చేయాలన్నారు.ఈ సమావేశంలో అడిషనల్ డిఆర్డిఓ శ్రీనివాసరావు, పంచాయతీరాజ్ ఈఈ శంకరయ్య, డీఈ శ్రీనివాస్ రావు, ఎంపీడీవో లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఎయిడ్స్ ప్రివెన్షన్ మరియు నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో భాగస్వాముల శిక్షణ




**హనుమకొండ జిల్లా ఫిబ్రవరి20(మనవార్త ప్రతినిధి):** జిల్లా ఎయిడ్స్ ప్రివెన్షన్ మరియు నియంత్రణ సంస్థ, హనుమకొండ సంపూర్ణ సురక్ష కేంద్రం హన్మకొండ వారి ఆధ్వర్యంలో భాగస్వాముల శిక్షణ కార్యక్రమంలో భాగంగా ఐ ఎం ఏ హాల్ లో పిహెచ్సి,యూపిహెచ్సి, ఆర్.బి.ఎస్.కె వైద్యాధికారులు, ఎం ఎల్ హెచ్ పి లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీఎంహెచ్ఓ డాక్టర్ టి మదన్మోహన్ రావు అధ్యక్షత వహించగా ఇన్చార్జి డిఎంహెచ్ఓ డాక్టర్ బి.విజయకుమార్ ముఖ్య అతిథిగా హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ విజయకుమార్ మాట్లాడుతూ వైద్య ఆరోగ్యశాఖ తో పాటు వివిధ ప్రభుత్వ విభాగాలు,స్వచ్ఛంద సంస్థల కృషితో హెచ్ఐవి గురించి ప్రజల్లో అవగాహన పెంపొందిందని అలాగే పాజిటివ్ కేసులు తగ్గుతున్నాయని ,అయినప్పటికీ ఇంకా చాలామంది పరీక్షలకు ముందుకు రావడానికి వెనుకడుతున్నారని, వైద్యాధికారులు, సిబ్బంది హైరిస్కు గ్రూపుల నమ్మకాన్ని చూర గొనాలని, గోప్యత పాటిస్తూ వారికి భరోసా ఇవ్వాలన్నారు. ఐసిటీసీ కౌన్సిలర్లు,టి బి సూపర్వైజర్లు సమన్వయంతో పనిచేయాలని, టిబి, హెచ్ఐవి నిర్ధారణ ,గర్భిణీ స్త్రీలకు హెచ్ఐవి స్క్రీనింగ్, ఏ ఆర్ టి చికిత్స సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. హెచ్ఐవి పట్ల సమాజంలో ఉన్న అపోహలను తొలగించాలన్నారు. నిర్ధారణ తగిన చికిత్స మరియు ఫాలోఅప్ సేవలు అందించడం వల్ల మరణాలు రేటు చాలావరకు తగ్గించగలిగామన్నారు.అడిషనల్ డిఎంహెచ్ఓ డాక్టర్ టి మదన్ మోహన్ రావు మాట్లాడుతూ సంపూర్ణ సురక్ష కేంద్రం , టి బి ఆసుపత్రి హనుమకొండలో ఉందని దీని ద్వారా వైద్యాధికారులు, సిబ్బంది, ఎం ల్ హెచ్ పి లు, హెచ్ఐవి పరీక్షలు పెంచడంలో అలాగే అవగాహన కలిగించడంలో మరింత కృషి చేయాలని, అందరితో సమన్వయంతో పనిచేయాలన్నారు.టి బి ఆసుపత్రి వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ సంపూర్ణ సురక్ష కేంద్రం ద్వారా మానసిక, ఆరోగ్య పరమైన కౌన్సిలింగ్, సుఖ వ్యాధుల పట్ల అవగాహన, చికిత్సకు సంబంధించిన సమస్యల గురించి సలహాలు, సూచనలు ఇవ్వడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డాక్టర్ టి మదన్ మోహన్ రావు, పిఓడిటిటి డాక్టర్ కే లలితాదేవి, డిటిసిఓ డాక్టర్ హిమబిందు, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ ఇఫ్తాదర్ అహ్మద్, డాక్టర్ మంజుల, డాప్కో జిల్లా మేనేజర్ స్వప్న మాధురి, సంపూర్ణ సురక్ష కేంద్ర మేనేజర్ ఇక్బాల్ పాషా,డెమో వి అశోక్ రెడ్డి, హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ ఎస్ శ్రీనివాస్, డాప్కోనుండి రామకృష్ణ , ఐసిటిసి కౌన్సిలర్ సురేష్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## శివరాత్రి జాతర సందర్భంగా పటిష్ట భద్రత ఏర్పాట్లు



**వేములవాడ ఫిబ్రవరి 20 (మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**
సుదూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలి జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్. ఈసందర్భంగా ఎస్పి మాట్లాడుతూ దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో ఈ నెల 25 నుండి 27 వరకు జరుగు మహాశివరాత్రి జాతర సందర్భంగా సుదూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా,జాతరలో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రధాన అలయంతో పాటుగా అనుబంధ ఆలయాల వద్ద పకడ్బందీగా భద్రత ఏర్పాట్లు చేయడం జరుగుతుందని,గత సంవత్సరంతో పోల్చుకుంటే ఈసంవత్సరం భక్తుల సంఖ్య పెరిగే ఆవకాశం ఉన్నందున ఆలయ ప్రాంగణం, వీఐపీ, వివిఐపి, జనరల్ పార్కింగ్, శివార్చన,ధర్మగుండం,కల్యాణకట్ట, క్యూ లైన్స్ ,బద్దీ పోచమ్మ అలయంతో పాటుగా ఇతర ప్రాంతాల వద్ద ఇబ్బందులు తలెత్తకుండా భక్తులు ప్రశాంత వాతావరణంలో దర్శనం చేసుకునేలా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు సులువుగా దర్శనం అయ్యేలా పట్టణంలో ప్రధాన మార్గాలో రూట్ మ్యాప్ ఫ్లెక్సీ లు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. ఎస్పి వెంట పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్, ఎస్.ఐ రాజు,ఈ ఈ రాజేష్, ఆలయ సిబ్బంది, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## మొక్క ఉపేందర్ సామాజిక సేవకు గౌరవ డాక్టరేట్ పురస్కారం




**తెలంగాణస్టేట్ఇంచార్జ్, భాస్కర్ చారి,ఫిబ్రవరి20, మనవార్త.**
సామాన్యులలో అసామాన్యుడు దివ్యాంగుడు అయినా ఉన్నత విద్యావంతుడు మొక్క ఉపేందర్ కు గౌరవ డాక్టరేట్ ఇవ్వడం ఆనందంగా ఉందని ప్రముఖ సినీ హీరో చింతకుంట మాణిక్ రావు అన్నారు. నగరంలోని త్యాగరాయ గాన సభ కళా సుబ్బారావు కళావేదికలో జ్యోతి ఆర్ట్స్ ఫౌండేషన్ "గోదావరి గట్టుమీద రామచిలకవే"అనే సంగీత విభావరిలో ఈ అవార్డు అందజేయడం ఆనందంగా ఉన్నదని అన్నారు. మొక్క ఉపేందర్ సమాజంలో కవిగా, రచయితగా పరిశోధకులుగా, తెలంగాణ ఉద్యమకారులుగా, జర్నలిస్టుగా దివ్యాంగుల సంఘం నాయకులుగా, దివ్యాంగుల సంఘాలకు అడ్వైజర్ గా, విశేష సేవలు అందిస్తున్నట్లు తమ సంస్థ గుర్తించడం జరిగిందని ఈ సందర్భంగా 2025 వ సంవత్సరానికి గాను గౌరవ డాక్టరేట్ అందిస్తున్నట్లు ఆలూరి విల్సన్ తెలిపారు. సభా కార్యక్రమానికి ముందు గాన సరస్వతి స్వర కౌముది సుస్వరం జ్యోతి బహుళ గాయని జ్యోతి ఆర్ట్స్ ఫౌండేషన్ అధ్యక్షురాలు రావుల దేవి జ్యోతి తెలుగు హిందీ సినీ గీతాలతో అలరించారు. ముఖ్య అతిథులుగా సినీ హీరో చింతకుంట మాణిక్ రావు సీనియర్ సివిల్ కోర్ట్ హైదరాబాద్ కార్యాలయ పర్యవేక్షకులు పివిపి అంజనీ కుమారీ, డాక్టర్ ఆలూరు విల్సన్ డాక్టర్ ఇందిరా, లక్ష్మీ, అనురాధ, ఆనంది, యాదగిరి, వాసుదేవరెడ్డి, కృష్ణ ప్రసాద్, రవి కిరణ్,వారి గానామృతాన్ని వినిపించారు. ఈ సందర్భంగా గౌరవ డాక్టరేట్ అవార్డు గ్రహీత మొక్క ఉపేందర్ మాట్లాడుతూ,తనకు ఇంతటి గౌరవ డాక్టరేట్ పురస్కార సత్కారాన్ని షీల్డ్, ప్రశంసా పత్రం అందించిన ఫ్రెండ్షిప్ మినిస్ట్రీస్ హైదరాబాదు వారికి కృతజ్ఞతలు తెలుపుతున్నానని సమాజంలోని సమస్యలపై సామాజిక అభివృద్ధిపై తన బాధ్యత ఇంకా ఈ అవార్డుతో పెరిగిందని తాను ఈ స్థాయిలో ఉన్నానంటే నాకు జన్మనిచ్చిన తల్లిదండ్రులతో పాటు నా చుట్టూ ఉన్న సమాజమే నన్ను ముందుకు నడిపిస్తుందని అందుకు వారు ఇచ్చిన గౌరవ డాక్టరేట్ ఒక గొప్ప నిదర్శనమని అన్నారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో నరేందర్ రెడ్డి కి పట్టం కట్టాలి..




**జమ్మికుంట, ఫిబ్రవరి 20( మన వార్త ప్రతినిధి):**
జమ్మికుంట పట్టణంలో గురువారం ఒక ఫంక్షన్ హాలు లో ఉమ్మడి కరీంనగర్, మెదక్, నిజామాబాద్,ఆదిలాబాద్ పట్టభద్రుల కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ డా. వూట్కూరి నరేందర్ రెడ్డి గెలుపు కోసం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ అధ్యక్షులు రియాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొన్నటివరకు నియంత్ర పరిపాలన సాగిందని,కాంగ్రెసు ప్రభుత్వం తో ప్రజాపాలన వచ్చిందని అన్నారు. ప్రజాపరిపాలనలో పట్టభద్రులు,ఉపాధ్యాయులకు న్యాయం అవుతుందని, ఇచ్చిన మాట నిలబెట్టుకునే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని చెప్పారు. అపర అనుభవం కలిగిన విద్యావేత్త, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి,పట్టభద్రుల గళం బలం వూట్కూరి నరేందర్ రెడ్డి అని చెప్పారు. ఎమ్మెల్సీ ఎన్నికలలో పట్టభద్రులంతా అల్ఫోర్స్ వూట్కూరి నరేందర్ రెడ్డి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. అనంతరం ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి ఫోన్లో మాట్లాడారు. జమ్మికుంట కు వచిన్న వెంటనే కాంగ్రెసు పార్టీ నుండి ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రకటించడం జరిగిందని గుర్తు చేశారు. మళ్లీ విజయైత్సవ ర్యాలీ జమ్మికుంట లో చేస్తానని చెప్పారు. నా గెలుపు కోసం విద్యావేత్తలు,పట్టభద్రులు, ఉపాధ్యాయులను సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు,పట్టభద్రులు, ప్రైవేట్ ఉపాధ్యాయులు,తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణగిరి క్షేత్రంలో రెండో రోజు కొనసాగుతున్న శ్రీవారి బ్రహ్మోత్సవాలు..

**-తమిళనాడు శ్రీరంగ ఆలయ ఆచార్యులు పరశర లక్ష్మి నృసింహ భట్టర్..**
**-స్వర్ణగిరీశున్ని సందర్శించిన అహెూబిలం రామానూజ జీయర్ స్వామి..**
**-అలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు మానేపల్లి మురళీకృష్ణ దంపతులకు తమ మంగళ శాసనములను అందించారు.**



**యాదాద్రి భువనగిరి జిల్లా ఫిబ్రవరి / 20 / మన వార్త జిల్లా ప్రతినిధి** యాదాద్రి తిరుమల శ్రీ స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో రెండవ రోజు స్వామివారి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. బ్రహ్మోత్సవాల కార్యక్రమంలో భాగంగా నేటి ఉదయం 7 గంటలకు శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మని మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి వేయి నామాల శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి సహస్ర నామార్చన సేవను ఘనంగా నిర్వహించారు. అనంతరం యాగశాల ప్రవేశం జరిగింది. తదుపరి అగ్ని మథనం , అగ్ని ప్రజ్వలన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. యాగశాలలో మూర్తి కుంభ మండల అగ్ని స్థాపనాది పాంచరాత్ర ఆగమోక్త పూజ కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. దివ్యదేశ బహుమానం సమర్పణలో భాగంగా మొదటిరోజు నేడు మొట్టమొదటి దివ్యదేశం తమిళనాడులోని శ్రీ రంగం దివ్య దేశం నుండి ఆలయ ప్రథమ ఆచార్య పురుషులు పరశర లక్ష్మి నృసింహ భట్టర్ స్వామి వారు శ్రీ రంగనాథ స్వామి వారి అహెూబిలం రామానూజ జీయర్ స్వామి విచ్చేసి తమ మంగళశాసనములు అందించారు. సకల దేవతలను బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించుటకు ఆలయ ధర్మకర్తలు మానేపల్లి రామారావు , మానేపల్లి మురళీకృష్ణ చేతులమీదుగా శ్రీ శ్రీ శ్రీ త్రిదండి అహెూబిల రామానుజ జీయర్ స్వామి వారి సమక్షంలో గరుడ పటమును శాస్త్రోక్తంగా ధ్వజ స్థంభం వద్ద ఎగురవేశారు. అనంతరం సంతానం లేని దంపతులకు గరుడ ప్రసాదాన్ని అందించారు.



అనంతరం శ్రీ స్వామి వారిని సూర్యప్రభ వాహనంలో కొలువుదీర్చి మేళ తాళాలు మంగళ వాద్యాల నడుమ ఆలయ తిరుమాడ వీధులలో ఊరేగించారు. స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానం లో నేడు ధ్వజారోహణం తరువాత ఆలయంలోని ఇష్టి యాగశాలలో సకల కార్యసిద్ధికి సత్సంతాన ప్రాప్తి కొరకు వైనతేయ ఇష్టి ఘనంగా నిర్వహించారు. శ్రీ వెంకటేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా నేడు రెండవ రోజు ధ్వజారోహణం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న శ్రీవిల్లిపుత్తూర్ శ్రీ మనవాళ మహాముని మఠం పీఠాధిపతి శ్రీ మత్ పరమహంసేత్యాది శఠగోప రామానుజ జీయర్ స్వామి పాల్గొనడం జరిగింది. స్వామివారి దివ్య క్షేత్రంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో భాగంగా నేడు సుమారు 4000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించినట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ గోపికృష్ణలు తెలియజేశారు.

# వేసవిలో త్రాగునీటి సరఫరా ఇబ్బందులు రాకుండా చర్యలు




**-జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్...**
**ములుగు పిబ్రవరి 20 మనవార్త**
జిల్లాలో రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశము మందిరం లో జిల్లా వ్యాప్తంగా రానున్న వేసవిలో నీటి ఎద్దడి సమస్యను ఎదుర్కొనేందుకు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మండలం వారిగా మండలంలో ఎన్ని పైప్ లైన్ లు ఉన్నాయి,పని చేస్తున్నాయా, ఏమైనా సమస్యలున్నయా పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రానున్న వేసవి కాలాన్ని ద్రుష్టి లో ఉంచుకొని నీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపట్టాలని,వేసవి కాలంలో ప్రజలకు తాగునీటి కొరత లేకుండా ప్రత్యేక కార్యాచరణను రూపొందించాలన్నారు. మిషన్ భగీరథ ద్వారా తాగునీటి సరఫరాను నిరంతరం కొనసాగించేందుకు చర్యలు తీసుకోవాలని,మండలంలలో ఉండే పైపు లైన్లు , బోర్లు పని తీరును పరిశీలించి ఎక్కడైనా పైప్ లైన్ లు లీకేజీ ఉంటె వాటికీ మరమ్మతు పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రతి గ్రామంలో నీటి వనరుల స్థితిగతులను పర్యవేక్షించేందుకు స్థానిక అధికారులను బాధ్యతగల వ్యక్తులుగా నియమించాలని,వేసవి కాలంలో నీటి సరఫరా విషయంలో ఎలాంటి సమస్య ఏర్పడకుండా చూడాలని అన్నారు. గత ఏడాది జిల్లాలో ఎక్కడెక్కడ నీటి సమస్య తలెత్తయో ఆ ప్రాంతాల్లో ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని సూచించారు. ఈ ఏడాది వేసవి సీజన్ ముగిసేంత వరకు ఏదైనా నివాస ప్రాంతంలో నీటి ఎద్దడి ఏర్పడే అవకాశాలు ఉన్నట్లు గమనించిన వెంటనే, ముందస్తుగానే ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలన్నారు. బోరుబావుల మరమ్మతులు చేపట్టే మెకానిక్ కు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని,బోరు చెడిపోయిందన్న సమాచారం అందిన వెంటనే గంటల వ్యవధిలోపు మరమ్మతులు పూర్తి చేయించి దాహార్తి సమస్య ఏర్పడకుండా సత్వరమే పనులు జరిపించాలన్నారు. తాగునీటి సరఫరాను మెరుగుపర్చేందుకు చేపడుతున్న పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయించాలన్నారు. ఎక్కడైనా నీటి సమస్య ఏర్పడితే గ్రామ పంచాయతీలకు చెందిన ట్యాంకర్ల ద్వారా నీటిని అందించేలా ఏర్పాట్లు చేయాలని, అవసరమైతే పక్క జీ.పీకి చెందిన ట్యాంకర్ ను కూడా వినియోగించుకోవాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా ఏ ఒక్క నివాస ప్రాంతంలోనూ తాగునీటి సరఫరాకు అంతరాయం తలెత్తకుండా అంకితభావంతో పని చేయాలని,నీటి సరఫరా వ్యవస్థను నిరంతరం పర్యవేక్షించాలని హితవు పలికారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, ఆర్ డబ్ల్యూఎస్ ఎస్.ఈ. మల్లేశం,ఈ ఈ సుభాష్, డి పి ఓ దేవ్ రాజ్,ఆర్ డబ్ల్యూఎస్ డి ఇ లు, ఎంపీడీవోలు, ఏం పి ఓ లు,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## మహిత హాస్పిటల్ వైద్యం వికటించిచావుబతుకులమధ్యపోరాడుతున్న బాధితురాలు శిరీష




**-ఒకేసారి 15 ఇంజక్షన్లు ఇవ్వడం వల్లే నా భార్య చావు బతుకుల మధ్య పోరాడుతుంది....**
**-శిరీష భర్త సాయికిరణ్ ఆరోపణ...**

**కల్వకుర్తి.ఫిబ్రవరి 20 మన వార్తా ప్రతినిధి** కల్వకుర్తి మహిత హాస్పిటల్ మా భార్యకు డెలివరీ అవ్వడం జరిగింది. డెలివరీ అయిన తర్వాత బాగానే ఉన్నది. 10000 మెడికల్ బిల్లు కట్టమని చెప్పారు కట్టిన తర్వాత నా భార్యకు15 ఇంజక్షన్ల ఒక



ల డోస్ ఎక్కువ అయ్యి బాడీలో ఏ పార్ట్ పని చేయకుండా పోయింది. నా భార్య శరీ డం జరిగింది. దీనికి ప్రధాన కారణం మహిత హాస్పిటల్ డాక్టర్ యశోద భాయ్ నా భార్యను వెంటనే నీలాపూర్ హాస్పిటల్ కు తీసుకెళ్ళమని మా మహిత హాస్పిటల్ లో ఉంటే ప్రాణాలు పోతాయని భయపెట్టి నీలోఫర్ హాస్పిటల్ కి పంపడం జరిగింది. నీలోఫర్ హాస్పిటల్ లో నా భార్యకు సిరియస్ ఉందని పట్టలేదు. ఉస్మానియాకు రాశారు. ఉస్మానియాలో టూ అవర్స్ పట్టించుకోలేదు. నా భార్య చనిపోతుంది అని చెప్పారు. కాళ్ళ ఏళ్ల పడడంతో అడ్మిట్ చేసుకున్నారు. ట్రీట్ మెంట్ స్టార్ట్ చేశారు. అక్కడి డాక్టర్లు మీ భార్యను ఎక్కడ చూపించారు ఈ విధంగా15 ఇంజక్షన్లు ఎవరు చేశారు. ఒకేసారి డోస్ ఇవ్వడం వల్ల డోస్ ఎక్కువై నరాలు దెబ్బతిన్నాయని అని ఉస్మానియాలో చెప్పడం జరిగింది. మహిత హాస్పిటల్ యశోద భాయ్ డాక్టర్ ఇంజక్షన్లు ఇవ్వడం వల్లనే నీ భార్య శరీరంలో గడ్డలుఅయ్యాయని ఆమె వైద్యం చేయడం ఇంజక్షన్లు 15 ఒకేసారి ఇవ్వడంతో ఆమె వైద్యం వికటించిందని ముందు జాగ్రత్తగా ఆమె నిన్ను నీలోఫర్ కి పంపిందని నువ్వు



ఉస్మానియాకు రావడం జరిగిందని సమాధానం ఇచ్చారు. మహిత హాస్పిటల్ డాక్టర్ యశోద భాయ్ దగ్గరికి వెళ్లి మీరు ఒకేసారి 15 ఇంజక్షన్లు ఇస్తారు. ఆ డోస్ ఎక్కువ కావడం వల్లనే ఈరోజు నా భార్య చావు బతుకుల మధ్య హాస్పిటల్లో ఉందని నిలదీయగా నా తప్పు లేదు. నీ దిక్కున్న చోటు చెప్పుకోమని మీడియాకు చెప్పిన భయపడేది లేదని నిర్లక్ష్యపు సమాధానం చెబుతుంది. మన కల్వకుర్తిలో ప్రభుత్వ హాస్పిటల్ లో ప్రభుత్వ డాక్టర్లు గా చలామణి అవుతూ ప్రజల ప్రాణాలు తీస్తున్న ఈ ప్రభుత్వ డాక్టర్లపై ఇటు రాజకీయ నాయకులు అటు కుల సంఘ నాయకులు తక్షణమే చర్యలు తీసుకునే విధంగా ఉన్నత అధికారులతో అలాగే ఆరోగ్య శాఖ మంత్రి వరకు ఈ విషయం వెళ్లే విధంగా చూడాలని ఈరోజు నా భార్యకు అయిన అన్యాయం ఇకమీదట ఎవరికి జరగకూడదు. అలాగే వచ్చి రాని ట్రీక్ మెంట్ చేస్తూ గర్భిణీ స్త్రీలకు అధిక లాభాల కోసం. అధిక డోసులు ఇస్తూ గర్భిణీ స్త్రీల ప్రాణాలు తీస్తున్న ఇలాంటి డాక్టర్లపై తక్షణమే చర్యలు తీసుకునే విధంగా చూడాలని బాధితుడు సాయికిరణ్ వేడుకోవడం జరిగింది. తనకు జరిగిన అన్యాయాన్ని రాజకీయ నాయకులు కుల సంఘం నాయకులు తమకు న్యాయం చేయాలని ఆయన కోరారు. అలాగే నాకు జరిగిన అన్యాయము ఇంకా ఎవరికి జరగకూడదు. ఇలాంటి ట్రీట్ మెంట్ చేయడం వల్ల ఏ గర్భిణీ స్త్రీ ప్రాణాలు పోకూడదని కుల మతాలకు అతీతంగారాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరు ఈ విషయంలో స్పందించి తన భార్యకు అన్యాయం చేసిన హాస్పిటల్ పై చర్యలు తీసుకునే విధంగా చూడాలని కోరడం జరిగింది.